

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

మంగళవారం 12 ఆగష్టు 2025 పేజీలు 8


## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి**

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**





**మద్దూర్ మేజర్‌న్యూస్:** ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో సీజనల్ వ్యాధుల ప్రభావం ఎక్కువగా ఉంటుందని, వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం మద్దూరు కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రికి వచ్చే ఔట్ పేషంట్ ల వివరాలను రిసెప్షన్‌లో రిజిస్టర్‌ను చూసి తెలుసుకున్నారు. చిన్న పిల్లల వార్డుకు వెళ్ళి రోజుకు ఎంతమంది చిన్నారులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని చిన్న పిల్లల వైద్య నిపుణుడు క్రాంతి కిరణ్ ను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఉన్న 30 పడకల కంటే అధికంగా మరి కొన్ని పడకలతో చికిత్స అందించాల్సిన అవసరం ఉందని ఆర్ఎంఓ పావని, వైద్యుడు క్రాంతి కిరణ్ కలెక్టర్‌కు తెలపగా, స్పందించిన కలెక్టర్ పక్కనే ఉన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లోని 5 పడకలను వినియోగించుకోవాలని సూచించారు. ఆస్పత్రికి అవసరమైన స్టాఫ్, ఇతర వైద్య పరికరాల జాబితా ఉన్నతాధికారుల దృష్టిలో ఉందని, త్వరలో మంజూరు అయ్యే అవకాశం ఉందని కలెక్టర్ చెప్పారు. ఎక్కువగా చిన్నపిల్లలకు జ్వరాలు వస్తున్నాయని, వైద్యులు అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఆమె ఆదేశించారు. అయితే ఆస్పత్రికి సంబంధించి విద్యుత్ సరఫరాలో కొంత ఆటంకం ఏర్పడుతోందని ఆర్ఎంవో తెలపగా వెంటనే మరమ్మతులు చేయిం చాలని విద్యుత్‌శాఖ అధికారు లను ఆదేశించారు. ఆస్పత్రికి జనరేటర్ కూడా మంజూరు అయినట్లు కలెక్టర్ తెలిపారు. ఒకరిద్దరు రోగులతో మాట్లాడి వైద్య సేవల గురించి ఆరా తీశారు.

***గురుకుల బాలికల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్..*** మద్దూరు మండల కేంద్రంలో అద్దె భవనంలో కొనసాగుతున్న గురుకుల బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆ పాఠశాలలోని 8వ తరగతి గదికి వెళ్ళి అల్పాహారం ఏం ఇచ్చారని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. తర్వాత పాఠశాల వంటగదికి వెళ్ళి మెనూ బోర్డును పరిశీలించారు. మెనూను క్రమం తప్పకుండా అమలు చేయాలని ప్రిన్సిపల్‌కు సూచించారు. మెస్ కమిటీ విద్యార్థినులతో మాట్లాడారు. రోజు భోజనం ఎలా ఉంటుందని, అందరూ అల్పాహారం భోజనానికి ముందు చేతులను శుభ్రంగా కడుగుతున్నారా ? లేదా అని తెలుసుకున్నారు. పాఠశాలలో ఎవరైనా అనారోగ్యంతో బాధ పడుతున్నారా ? అని ప్రశ్నించగా, కేవలం ఒక విద్యార్థిని మాత్రమే చిన్నపాటి

మిగతా 2లో

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**





**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** విద్యార్థులకు అందించే ఆహారం మెనూ ప్రకారం వేడిగా, తాజా కూరగాయలను మాత్రమే ఉపయోగించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని మెట్టుగట్ట వద్ద ఉన్న ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాల కళాశాల (పిల్లలమర్రి రోడ్) జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడున్న ఇద్దరు విద్యార్థులతో ముచ్చటిస్తూ ఎలా చదువుతున్నారు? ఏం చదువుతున్నారని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల లో టీచర్లు పాఠాలు ఎలా చెబుతున్నారు బాగానే చెబుతున్నారా అని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆర్వో వాటర్ ప్లాంట్, స్టోర్ రూమ్, లైబ్రరీని పరిశీలించిన అనంతరం వంటగదికి వెళ్ళి అక్కడ మధ్యాహ్నం మిగిలిపోయిన అన్నం, కూరగాయలు చూసి కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు సరిపోయేంత ఆహారం మాత్రమే వండి వేడి ఆహారం మాత్రమే వారికి అందించాలని. ఎక్కువ మొత్తంలో ఆహారం వండకూడదని ఆదేశించారు. కూరగాయలు ఫ్రిడ్జ్ లోపల ఉన్న కూరగాయలను పరిశీలించి ఎప్పటినుంచి పెట్టారు, కూరగాయలు

మిగతా 2లో

## నులిపురుగుల నివారణతో ఎన్నో ఆరోగ్య సమస్యలు పరిష్కారం

**- జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్**




**గద్వాల ప్రతినిధి మేజర్‌న్యూస్:** నులిపురుగుల నివారణతో ఎన్నో ఆరోగ్య సమస్యలు పరిష్కారం అవుతాయని, ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరూ ఆల్బెండొజాల్ మాత్రలు ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో వేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని గద్వాల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని విద్యార్థులకు మాత్రలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నులిపురుగుల కారణాలవల్ల పిల్లల ఎదుగుదలలో ఎన్నో సమస్యలు తలెత్తుతాయన్నారు. దీని నివారణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 11వ తేదీన (నేషనల్ డి వార్మింగ్ డే) నిర్వహిస్తుందన్నారు. ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల పిల్లలందరికీ నొలిపురుగుల నివారణ కోసం ఆల్బెండజాల్ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ప్రభావితం చేసే నులిపురుగులను నివారించడానికి ఆల్బెండజోల్ మాత్ర తీసుకోవడం అవసరమన్నారు. విద్యార్థులు ఈ రోజు మాత్రలు వేసుకొని వారికి తిరిగి 18వ తేదీన మళ్లీ అందజేస్తారని తెలిపారు. అనారోగ్య కారణాలవల్ల ఎదుగుదల సమస్యలు తలపుతాయని, భారతపౌరులు ఆరోగ్యంగా ఉంటేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రస్తుతం వర్షాకాలం కాబట్టి సీజనల్ వ్యాధులు ప్రభలకుండ జాగ్రత్తలు వహించాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహిస్తూ నిల్వ నీటిని తొలగిస్తూ డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధుల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత సంవత్సరం పాఠశాలలో 10వ తరగతి ఫలితాల్లో మంచి ప్రగతి సాధించి ౧ గద్వాల జిల్లా స్థాయిలో

మిగతా 2లో

## నూతన మున్సిపల్ భవనాన్ని ప్రారంభించిన మంత్రి

**- అచ్చంపేట పట్టణానికి విచ్చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామికి ఘనంగా స్వాగతం పలికిన ఎమ్మెల్యే**





**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గంలో పలుఅభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి సోమవారం విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పనా శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామికి టీపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఘనంగా స్వాగతం పలికి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం అచ్చంపేట పట్టణంలో నూతనంగా నిర్మించిన మున్సిపల్ భవనాన్ని టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతో కలిసి మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వ 10 సంవత్సరాల పాలనలో అచ్చంపేట పట్టణంలో కనీసం ఒక మున్సిపల్ భవనాన్ని నిర్మించలేకపోవడం సిగ్గుచేటని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఒకటిన్నర సంవత్సరాలలోనే అన్ని రకాల వసతితో కూడిన అద్భుతమైన భవనాన్ని నిర్మించడం సంతోషకరమని అన్నారు. ఈ ప్రారంభత్సవ

మిగతా 2లో

# ఐజ ప్రైవేట్ పాఠశాలల అనుమతులను రద్దు చేయండి

## - ఎంఈఓకి ఫిర్యాదు చేసిన కురువ పల్లయ్య

## బిఆర్ఎస్ నాయకులు



**ఐజ మేజర్ న్యూస్ :** ఐజ మండల కేంద్రంలోని న్యూ గీతాంజలి శ్రీ చైతన్య ప్రైవేట్ హై స్కూల్స్ కి సంబంధించి ఒక చోట అనుమతి తీసుకొని ఇంకోచోట స్కూల్స్ ను నిర్మించి నిర్వహిస్తున్నారు. రెండు స్కూల్స్ కు సంబంధించి విద్యా చట్టంకు విరుద్ధంగా భూమి పరిమిషన్, బిల్డింగ్ పర్మిషన్ వేర్వేరుగా అనుమతి పొంది అధికారులను తప్పుదోవ పట్టించి చాలా కాలం నుండి స్కూల్స్ నిర్వహిస్తున్నారు. కావున ఈ రెండు స్కూల్స్ ను భూ సంబంధిత అనుమతి ఉల్లంఘన పై విచారణ చేపట్టి తక్షణమే స్కూల్ గుర్తింపులను రద్దు చేయాలి. ఈ విషయంపై దర్యాప్తు చేయించి వాస్తవాలు రికార్డులలో నిర్ధారించాలి భూమి బిల్డింగు పర్మిట్ వివరాలను పోల్చి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. తక్షణమే పై రెండు స్కూల్స్ యొక్క అనుమతులు రద్దుచేసి యాజమాన్యం పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి వీటికి సంబంధించి ఫైర్ సేఫ్టీ కాని, ప్లే గ్రౌండ్ కాని లేవు. అయినా విద్య చట్టంకు విరుద్ధంగా ఈ స్కూల్స్ ను నిర్వహిస్తున్నారు తక్షణమే వీటి అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్వి టౌన్ మాజీ ప్రెసిడెంట్ కె వీరేష్, రాజు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

(మొదటి పేజీ తరువాయి)

తాజాగా లేదని, కూరగాయలు ప్రతి రోజు తెచ్చుకోవాలని, వండిన వంటకాలపై మూతలను మంచిగా మూయాలని. సామాన్లు ఎక్కడ పడితే అక్కడ పెట్టొదని. మీ ఇంట్లో అయితే ఇలానే పెట్టుకుంటారా అని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం వేడి వేడి, తాజా కూరగాయలను మాత్రమే ఉపయోగించి వారికిభోజనం అందించాలని, తాజా కూరగాయలు, ఆకుకూరలు మాత్రమే ఉపయోగించాలని కలెక్టర్ తెలిపారు.

# నులిపురుగుల నివారణతో ఎన్నో ఆరోగ్య సమస్యలు పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

32వ స్థానంలో నుండి 26వ స్థానానికి ఎగబాకిందని,10.36% వృద్ధితో 91.74% ఉత్తీర్ణత సాధించామని తెలిపారు. ఈసారి కూడా విద్యార్థులు బాగా చదివి ఉత్తీర్ణత శాతం మరింత మెరుగుపరచాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలలో అందరూ విధిగా యూనిఫాం ధరించాలనీ, అది కులం, మతం, ఆర్థిక స్థాయి అన్న భేదాలను తొలగించి సమానత్వాన్ని తీసుకువస్తుందని పేర్కొన్నా రు. గత సంవత్సరం పదవ తరగతిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులకు సర్టిఫికెట్లు, మిమెంటోలు అందజేసినట్లు గుర్తుచేస్తూ,ఈ సంవత్సరం కూడా అత్యుత్తమ ఫలితాలు సాధించే వారికి గణతంత్ర దినోత్సవం వేడుకలలో ఘనంగా సన్మానిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సిద్దప్ప, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సంధ్య కిరణ్మయి, ప్రోగ్రామ్ ఆఫీసర్ రిజ్వాన, మెడికల్ ఆఫీసర్లు, పాఠశాల ప్రిన్సిపాల్ జహురుద్దీన్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన మున్సిపల్ భవనాన్ని ప్రారంభించిన మంత్రి

(మొదటి పేజీ తరువాయి)

నాగర్కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్, స్థానిక మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, నాయకులు అంతటి మల్లేష్, స్థానిక కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదకర గుంతలను పూర్చండి సార్





**తెలకపల్లి మేజర్‌న్యూస్:** ప్రధాన రహదారి వెంట ఏర్పడిన ప్రమాదకర గుంతలను వెంటనే పూడ్చాలని వాహనదారులు అధికారులను ప్రజలు కోరుతున్నారు, మండ గుల కేంద్రం నుంచి అచ్చంపేట వెళ్లే ప్రధాన రహదారి వెంట స్థానిక వంతెన వద్ద పెద్ద గుంత ఏర్పడి వాహనదారులకు ప్రమాదకరంగా మారింది, అదే విధంగా ప్రధాన రహదారి వెంట తెలకపల్లి సమీపంలోని కల్వకుర్తి రోడ్డు మలుపు కూడలి వద్ద ప్రమాదకరంగా గుంత ఏర్పడింది, ఆయాచోట్ల ద్విచక్రవాహనదారులు కింద పడిపోతూ గాయాల పాలవుతున్నారు. ఆర్అండ్‌బి అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యల ద్వారా ప్రమాదకర గుంతలను మరమ్మతు చేసి ఆదుకోవాలని కోరుతున్నారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలి

## - హర్ ఘర్ తిరంగా ప్రోగ్రాం ను సక్సెస్ చేయండి

## - బిజెపి యువ నాయకురాలు డికె.స్నిగ్ధా రెడ్డి



**దరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో హర్‌ఘర్ తీరంగా మండల కార్య శాల మరియు తీరంగా ర్యాలీ మండలఅధ్యక్షుడు తిమ్మా రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి యువ నాయకురాలు డికె. స్నిగ్ధారెడ్డి హాజరై మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ దేశానికి గర్వకారణంగా నిలిచిందన్నారు. యావత్ ప్రపంచమే భారత్ ధైర్య సాహసాలు, శక్తి సామర్థ్యాలను చూసి నివ్వరపోయిందన్నారు. సింధూర్‌తో దేశ ఖ్యాతి విశ్వంలో మార్మోగిపోతుందన్నారు. అందుకే. పంద్రాగస్టు వేడుక లను మరింత ఘనంగా నిర్వహించేలా పార్టీ నాయకత్వం కార్యక్రమాలను రూపొందించింది అన్నారు. అందులో భాగంగా ఆగస్టు 10 నుండి 15 వర కు నిర్వహించే కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం పెద్ద సంఖ్యలో ఉండేలా చూడాలన్నారు. మన త్రివిధ దళాలను ప్రశంసిస్తూ, వీరుల త్యాగాలను గుర్తిస్తూ ప్లకార్డులు ప్రదర్శించాలని సూచించారు. 13 నుండి 15వ తేదీ వరకు పార్టీ కార్యకర్తలు అందరి ఇంటిపై, కార్యాలయాల భవనాలపై త్రివర్ణ పతాకం ఎగరవేయాలని, సాధ్యమైనంతవరకు పిల్లల చేత జెండాలు ఎగర వేయించాలన్నారు. ఆగస్టు 12 నుండి 14 వరకు స్వాతంత్ర పోరాటకు స్మారక చిహ్నాలు, స్వాతంత్ర ఉద్యమంలో ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాలు, యుద్ధ స్మారకచిహ్నాల చుట్టూ పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని, అన్ని ప్రాంతాలలో స్వచ్ఛతా కార్యక్రమాలు చేపట్టి, మహనీయులకు పూలమాలలు వేసి నివాళులు అర్పించే ప్రోగ్రాములు నిర్వహించాలన్నారు. మాజీ సైనికులు, అమరవీరులు, మాతృభూమి సేవలో ప్రాణాలర్పించిన పోలీసుల ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను సన్మానించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బొటే, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు బండల వెంకట రాములు, అక్కల రమాదేవి,జిల్లా ఉపాధ్యక్షుడు దరూర్ కిష్టన్న, గద్వాల పోటీ చేసిన అభ్యర్థి బలిగేరా శివారెడ్డి, హర్ ఘర్ తీరంగా కన్వీనర్ సమత, శ్యామ్ రావ్,పాండు, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవదాస్, మాజీ మండల అధ్యక్షుడు రాజేష్ అయ్యా,మరియు మార్లబీడు జనార్ధన్ రెడ్డి, బలిగేరా నల్లా రెడ్డి, తదితరులు ఉన్నారు.

# అత్యవసర పరిస్థితుల్లో ప్రాణం కాపాడే సి.పి.ఆర్ విధానాన్ని ప్రతి ఒక్కరు నేర్చుకోవాలి

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురబి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** ఇటీవల కాలంలో వయస్సుతో సంబంధం లేకుండా మనుషులు అకస్మాత్తుగా ప్రాణాలు కోల్పోతున్నా రని, ఇలాంటి విపత్కర పరిస్తితుల్లో ప్రాణాలు కాపాడగలిగె సి.పి.ఆర్. (కార్డియాక్ పల్మనరి రిసెక్రియేషన్) విధానాన్ని ప్రతి ఒక్కరు నేర్చు కొని అవసరం ఉన్నప్పుడు ప్రయోగించి సాటి మనిషి ప్రాణాలు కాపాడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు డాక్టర్ రఘు సి.పి.ఆర్ పై నమూనా శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సి.పి.ఆర్ చేసే విధానం భారత దేశంలో కేవలం 1-2 శాతం ప్రజలకు మాత్రమే అవగాహన ఉందని, అదే ఇతర దేశాల్లో 30 శాతం ప్రజలకు సి.పి.ఆర్. ఎలా చేయాలో శిక్షణ పొందుతారన్నారు. ఈ మధ్య కాలంలో ఎక్కడో ఒక చోట వయసుతో సంబంధం లేకుండా అకస్మాత్తుగా గుండె ఆగిపోవడం, ఊపిరితిత్తులు పనిచేయకపోవడం వల్ల చనిపోతు న్నారని, ఇలాంటి వారికి కొన్ని క్షణాలలోపు సి.పి.ఆర్ విధానం చేయడం వల్ల85 శాతం తిరిగి బతికించే అవకాశం ఏర్పడుతుంద న్నారు. నిత్యజీవితంలో ఇలాంటి విపత్కర పరిస్థితులు ఎవరికైన వచ్చి ఎవరైనా చూస్తే వెంటనే సి.పి.ఆర్ చేసి ఒక నిండు ప్రాణం కాపాడిన వారవుతారని, అందువల్ల జిల్లాలో ప్రతి ఒక్కరు సి.పి.ఆర్ విధానాన్ని నేర్చుకోవాల ని సూచించారు. దీనికోసం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా విభాగం వారిగా శిక్షణ కార్యక్ర మం ఏర్పాటు చేయాలని వైద్య శాఖ అధికారిని ఆదేశించారు. పోలీస్, ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విలేకరులు, ఇతర శాఖల సిబ్బందికి సైతం శిక్షణ ఇవ్వాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రీనివాసులును ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. కీమ్య నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య అడిషనల్ ఎస్పీఆర్ వీరారెడ్డి ఆర్డిఓ సుబ్రహ్మణ్యం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ శ్రీనివాసులు ప్రోగ్రాం అధికారి డాక్టర్ రామచంద్రరావు, మహబూబ్ నగర్ వైద్య విభాగం నుండి డా. రఘు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బైకును ఢీ కొట్టిన కారు?వ్యక్తి మృతి







మద్దూర్ మేజర్ న్యూస్: బైకును కారు ఢీ కొట్టిన ఘటనలో గాయపడిన ఓ వ్యక్తి మృతి చెందాడు. ఘటన సోమవారం నారాయణపేట జిల్లామద్దూరు మండలంలోని చెన్నారెడ్డిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు, కుటుంభ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం. గ్రామానికి చెందిన బులెమోని ఎల్లప్ప (50)ఈ నెల10 న మధ్యాహ్నం తన బామ్మర్ది ఉరైనా ధౌల్తాబాద్ మండలంలోని తిమ్మారెడ్డి పల్లికి తన బైక్ పై యూరియా బస్తాను తీసుకెళుతున్న క్రమంలో చిన్న పస్లావాద్ సమీపంలో ఎదురు గా వస్తున్న మద్దూరు మండలంలోని పేదిరిపాడ్ గ్రామానికి చెందిన విజయ్ భాస్కర్ రెడ్డి కి చెందిన కారు భలంగా ఢీ కొట్టడంతో నడుము భాగంలో తీవ్ర గాయాల య్యాయి. గమనించిన చుట్టుపక్కల వాళ్ళు అంబులెన్సు కు ఫోన్ చేశారు. వారు హుటా హుటీనా మద్దూరు సీహెచ్‌సీకి తరలించారు. తీవ్ర గాయాలు కావడంతో అక్కడ నుంచి వారు మహబూబ్‌నగర్ జిల్లాఆస్పత్రికి తరలిం చారు. అక్కడ పరిస్థితి విషమించడంతో అక్కడించి హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రాత్రి 12 గంటల సమయంలో మృతి చెందాడు. అకాలంగా పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంభ సభ్యులు బోరున ఏడ్చారు. కాగా మృతునికి ఒక భార్య,ఇద్దరు కొడుకులు ఉన్నారని, గ్రామస్తులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

రుగ్మతతో ఉందని, ప్రస్తుతానికి బాగానే ఉందని ఏఎన్ఎం తెలిపారు. పాఠశాలలో సిక్ రూమ్ ఉందా అని కలెక్టర్ ఆరా తీశారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా ? అని ఆమె అడగడంతో ఏమీ లేవని ప్రిన్సిపల్ తెలిపారు. ఏది ఏమైనా ప్రస్తుత సీజనల్ వ్యాధుల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పాఠశాల ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. పక్కనే ప్రభుత్వ కమ్యూనిటీ ఆస్పత్రి ఉందని, ఎవరైనా అనారోగ్యానికి గురైతే వెంటనే ఆస్పత్రికి తీసుకువెళ్ళి చికిత్స చేయించాలన్నారు. పాఠశాలలో ఒక్క మలేరియా, డెంగ్యూ కేసు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాఠశాల, పరిసరాలను క్రమం తప్పకుండా శుభ్రం చేయించి, పాఠశాల పరిసరాల చుట్టూ దోమల నివారణకు ఫాగింగ్ చేయించాలని మున్సిపల్ అధికారిని ఆమె ఆదేశించారు. అలాగే పాఠశాలకు సంబంధించి మరోఅద్దె భవనంలో ఉంటున్న విద్యార్థినులు భోజనానికి ఇక్కడికి వచ్చేటప్పుడు చెప్పులు లేకుండా రావద్దని, వారిని తీసుకువచ్చేటప్పుడు టీచర్లు జాగ్రత్తగా ఉండాలన్నారు. విద్యార్థినిలు వచ్చి వెళ్లే దారిలోనూ విష పురుగులు తిరగకుండా ఆ దారిని శుభ్రం చేయించాలని మున్సిపల్ అధికారికి సూచించారు. వంట గది పక్కనే ఉన్న 9 వ తరగతి విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా కార్యక్రమం లేదా అని ప్రశ్నించారు. ఇక్కడి విద్యార్థినులకు లేవని ప్రిన్సిపల్ తెలిపారు. పాఠశాల రెండు భవనాలలో మొత్తం ఎంతమంది విద్యార్థినులు ఉన్నారని కలెక్టర్ ప్రశ్నించగా ఒక భవనంలో 360, మరో భవనంలో 168 మంది విద్యార్థినులు ఉండి చదువుకుంటున్నారని ప్రిన్సిపల్ తెలపగా రోడ్డు అవతలి వైపు భవనంలో ఉన్న 168 మంది విద్యార్థినులను రేనివట్ల వెళ్ళే మార్గంలోని పాఠశాల భవనం ముందు ఉన్న మరో అద్దె భవనంలో కి మార్చాలని అప్పుడు రెండు భవనాలు ఎదురెదుగా ఉంటాయని, విద్యార్థినులు దూరం నడిచి వెళ్ళే ఆస్కారం ఉండదని కలెక్టర్ తెలిపారు. గురుకుల పాఠశాల నిబంధనలు ఎలా ఉన్నాయో చూసి కొత్త భవనంలోకి విద్యార్థినులను మార్చాలని ఆమె సూచించారు. రెండు వేర్వేరు భవనాలలో ఉండి, అక్కడి నుంచి ఇక్కడికి విద్యార్థినులు వచ్చి వెళ్లి ఇబ్బందులు పడే కంటే ఒకే చోట ఉన్న వేర్వేరు భవనాలలో ఉండటం మంచిదని కలెక్టర్ తెలుపుతూ వీలైనంత త్వరగా కొత్త భవనంలోకి మార్చాలని ఆమె ఆదేశించారు.

## అథ్లెట్స్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

### - అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీధర్



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఈ నెల ఆగస్టు 3 మరియు 4వ తేదీలలో జరిగిన 11వ తెలంగాణ రాష్ట్రస్థాయి జూనియర్ మరియు సీనియర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పోటీలలో వనపర్తి జిల్లాకు చెందిన విద్యార్థులు ప్రతిభను చాటారు 1. కేశపగా లావణ్య, హై జంప్ లో గోల్డ్ మెడల్ 2. బద్దు నాయక్, 5000 మీటర్స్ రేస్ వాక్ లో సిల్వర్ మెడల్ 3. జంగం సాయి సాత్విక్, 60 మీటర్స్ లో సిల్వర్ మెడల్ 4. %ు%. సుచిత్ర, స్టాండింగ్ బ్రాడ్ జంప్‌లో సిల్వర్ మెడల్ 5. శంకర్ నాయక్ , జావెలిన్ త్రో లో బ్రాంజ్ మెడల్ 6. సురేష్ నాయక్, కిడ్స్ జావెలిన్ త్రో లో సిల్వర్ మెడల్ సాధించి నందుకు, వనపర్తి జిల్లా కలెక్టర్ శ్రీ ఆదర్శ్ సురభి జిల్లా అథ్లెటిక్స్ సంఘం అధ్యక్షులు వాకిటి శ్రీధర్ గెలిచిన అథ్లెట్స్ కు సన్మానం చేసి మెడల్స్ అందజేస్తూ జిల్లాకు మరిన్ని మెడల్స్ సాధించి మంచి పేరు తీసుకురావాలి అని ప్రోత్సహించారు. కార్యక్రమంలో జిల్లా డివైఎస్ఓ సుధీర్ రెడ్డి, వనపర్తి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ వాకిటి శ్రీధర్ ప్రధాన కార్యదర్శి నందిమల్ల శ్రీకాంత్, పిఈటీలు ఆంజనేయులు, నవీన్ పర్వతాలు పాల్గొన్నారు.

## రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి : మండల వ్యవసాయ అధికారి కురుమయ్య



**వనపర్తి రూరల్ మేజర్‌న్యూస్:** వనపర్తి మండలంలో కొత్తగా పాస్ పుస్తకాలు పొందిన రైతులు అనగా 05/06/2025 తేదీలోపు పట్టా పాస్ పుస్తకం పొంది ఆధార్ కార్డు ప్రకారం 18 నుండి 59 సంవత్సరాల వయసు గల పట్టాదారులు 13/08/2025 తేదీలోపు వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసి రైతు బీమాకి దరఖాస్తు చేసుకోగలరని మండల వ్యవసాయ అధికారి కురుమయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తుకు కావాల్సిన పత్రాలు రైతు బీమాదరఖాస్తు ఫారం, పట్టా పాసుపుస్తకం జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్‌లతో, పట్టాదారు స్వయంగా వచ్చి రైతు వేదిక లో వ్యవసాయ విస్తరణ అధికారి ని సంప్రదించి రైతు బీమా కొరకు దరఖాస్తు చేసుకోగలరు.రైతు బీమాలో గతంలో నమోదు చేసుకొని మార్పులు చేసుకోవాల్సిన రైతులు ఎవరైనా ఉంటే అనగా నామిని చనిపోయిన, పట్టాదారు పేర్లు నామిని పేర్లు తప్పులు ఉన్న, తప్పుల సవరణకు ఈ నెల 12 తేది వరకు రేపటిలోగా అవకాశం కలదు. అని తెలిపారు. ఇదివరకే చేసుకున్న రైతులు మరల దరఖాస్తు చేసుకోవలసిన అవసరం లేదు అని తెలిపారు.

## రైతు బీమా దరఖాస్తు చేసుకోగలరు మండల వ్యవసాయ అధికారి శ్రీలత

**ధరూర్ మేజర్‌న్యూస్:** మండలంలో కొత్తగా వచ్చిన పాస్ పుస్తకాల రైతులందరూ రైతు బీమాకు దరఖాస్తు చేసుకోగలరని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. గతంలో రైతు బీమా దరఖాస్తు చేసుకోలేని వారు రైతు బీమా దరఖాస్తు చేసుకోగలరని గతంలో రైతు బీమాకు దరఖాస్తు చేసుకున్నవారు నామిని పేరు కూడా మార్చుకోవచ్చు అని వివరించారు రైతు బీమాకు ఆగస్టు 14 1966 తర్వాత పుట్టిన వారు మాత్రమే అర్హులు అని తెలిపారు ఆగస్టు 13 2025 నాటికి దరఖాస్తు దారుని పేరుతో పై పట్టా పాస్ పుస్తకము ఉండాలని దానిపై తాసిల్దార్ డిజిటల్ సంతకం ఉండాలని రైతు భీమా దరఖాస్తు తో పాటు పట్టాదార్ పాస్ పుస్తకము మరియు రైతు ఆధార్ కార్డు నామిని ఆధార్ కార్డు జత చేసి ఏఈఓ లకు ఇవ్వగలరని తెలిపారు.

## పాఠశాలలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసిన మెడికల్ ఆఫీసర్ కిరణ్ కుమార్



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల వరిద్ది లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు నేషనల్ డివైర్మెంట్ డే అనగా జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ కుమార్ మరియు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు స్కూల్ పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు అందించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ టీచర్లు ఎంపీహెచ్వో ఓబులేష్ ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరూ తప్పనిసరిగా వేయించుకోవాలని మెడికల్ ఆఫీసర్ పిల్లలందరినీ కోరారు.

## నూలి పురుగులను నివారిద్దాం

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** పిల్లలకు శరీరంలో ఏర్పడే నులిపురుగులు రక్తహీనతకు కారణమవుతాయని, కాబట్టి వాటి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.సోమవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం సందర్భంగా స్థానిక మరికుంటలోని కస్తూర్బా గాంధీబాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థులకు నులిపురు గుల నివారణ మాత్రలు (ఆల్బెండజోల్) తినిపించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరూ తినడానికి ముందు తర్వాత పరిశుభ్రంగా చేతులను కడుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు చేతులు కడుక్కోకుండా అపరిశుభ్రతతో భోజనం చేస్తే క్రిములు శరీరంలోకి వెళ్లి నులిపురుగులు తయారవుతాయని చెప్పారు. అదేవిధంగా, పిల్లలు మట్టిలో ఆడడం, ఆతర్వాత నేరుగా తినడం వల్ల శరీరంలో నులిపురుగులు తయారవుతాయని వివరించారు. ఈ పురుగులు పేగుల్లో ఉండి రక్తాన్ని పీల్చుకుంటాయని తద్వారా పిల్లల్లో రక్తహీనత ఏర్పడుతుందని తెలిపారు. దీనివల్ల పిల్లలు భుజించిన ఆహారం ఒంటికి పట్టకపోవడం, సరైన ఎదుగుదల ఉండకపోవడం, తరచూ అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. ఒకటి నుండి పంతొమ్మిది సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఈరోజు అల్బెండజోల్ మాత్రలు తప్పకుండా తినిపించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఒక మాత్రని నమిలి మింగాలని కలెక్టర్ సూచించారు. స్వయంగా కొంతమంది విద్యార్థులకు కలెక్టర్ ఆల్బెండజోలు మాత్రమే తినిపించారు. పరిశుభ్రత పాటించడం ద్వారా వీటిని దూరం చేయవచ్చని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం విద్యార్థుల కోసం వారి బంగారు భవిష్యత్తు కోసం ఎన్నో సదుపాయాలు కల్పించడమే కాకుండా వాటికోసం ఎంతో ఖర్చు చేస్తుందని చెప్పారు. కాబట్టి విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి రాష్ట్రానికి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ పాఠశాల నుంచి ఎవరైనా ఐఐటీలో సీటు సంపాదిస్తే వారిని ఇంటికి ఆహ్వానించి వారితో కలిసి భోజనం చేస్తానని కలెక్టర్ ప్రోత్సహించారు.

***ఎరువుల కొరత లేకుండా అప్రమత్తంగా ఉండాలి..*** జిల్లాలో ఎరువుల కొరత లేకుండా ప్రమతంగా ఉండాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పాతకోట లో ఉన్న ఫర్టిలైజర్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణంలో ఉన్న ఎరువుల నిల్వకు సంబంధించి బోర్డును పరిశీలించారు. సేల్ రిజిస్టర్ను, స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేసి అవసరమైనంతవరకే రైతులకి యూరియా బస్తాలను విక్రయించాలని, అదనంగా విక్రయించవద్దని సూచించారు. రైతులకు అనుకూలంగా యూరియా నిలువకు సంబంధించిన బోర్డు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. రైతులకు కావాల్సిన ఎరువులను అందుబాటులో ఉంచాలని కొరత లేకుండా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యరోగ్య శాఖ అధికారి శ్రీనివాసులు, డిజిసిఓ సుబ్బలక్ష్మి, ప్రోగ్రాం ఆఫీసర్ సాయినాథ్ రెడ్డి, ఇతర వైద్యాధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## ఆల్బెండల్ జోల్ మాత్రలతో నులిపురుల నివారణ

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** 1-19 సంవత్సరాల వయసున్న పిల్లల్లో నులి పురుగుల నివారణకు తప్పనిసరి ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ రోడ్డులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల, ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలు, అంగన్ వాడి కేంద్రాల్లో ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్నట్లు తెలిపారు. పిల్లలలో నులిపురుగులు ఉండటం వలన వారిలో పోషకాహార లోపం, రక్తహీనత, ఆకలి మందగించడం తదితర అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని, వీటివల్ల పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. అన్ని పాఠశాలలు, హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలలో ఈ మాత్రలు అందుబాటులో ఉన్నాయని పిల్లలందరికి కేంద్రాలలో మాత్రలు తప్పకుండా ఇప్పించాలన్నారు. జిల్లాలో ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు 2,54,210 మంది పిల్లలకు మాత్రలు వేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. 11వ తేదీన ఏదేని కారణాలతో మాత్రలు వేయని పిల్లలకు ఈ నెల 18వ తేదీన మాప్ అప్ డే ఉంటుందని, ఆ రోజు తప్పనిసరి మాత్రలు వేయాలని సూచించారు. మాత్రల వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని, ఎలాంటి అపోహలు పడొద్దని తెలిపారు. మధ్యాహ్న భోజనం అనంతరం విద్యార్థులకు మాత్రలు వేయాలనీ, 1 సంవత్సరం నుండి 2 సంవత్సరాల వారికి సగం మాత్ర, రెండు సంవత్సరాలు ఆ పైబడిన వారికి పూర్తి మాత్ర నమిలి మింగించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం పట్టణంలోని శివశక్తి నగర్ వార్డ్ నెంబర్ 23 లోనీ అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడి పరిసరాలలో గడ్డి, చెత్తాచెదారం వెంటనే తొలగించాలని, పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేసారా అని అంగన్వాడి టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందించే గుడ్లను సరిగ్గా ఉడికించాలని, గుడ్డు పై పొట్టును వైట్ లేయర్ పోకుండా తొలగించాలని అంగన్వాడి టీచర్ ను, సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె కృష్ణ, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి డా పద్మజ,తదితరులు పాల్గొన్నారు

## కలెక్టర్ సారూ! కాపాడండి మహాప్రభో

### - కొడుకూ కోడలే కాలయములయ్యారు
### - ఆస్తి లాక్కున్నారు.. లేని ఎయిడ్స్ ఉందని నెపం పెట్టి గెంటేశారు
### - గద్వాల కలెక్టర్ ఎదుట వృద్ధురాలి ఆవేదన.




**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** ఆస్తులు లాగేశారు! అవసరం తీరాక కొడుకూ కోడలే కాలయములయ్యారు. కంటికి పాపల కాపాడుకుంటారని ఆస్తినంతా కొడుకూ కోడలు రాసిందా వృద్ధురాలు. అయితే ఆస్తి దక్కినంక ఆమెతో ఆ కొడుకూ కోడలుకు ఆమెతో అవసరం తీరిపోయింది. దీంతో ఆమెను వీధిలోకి గెంటేశారు. అంతేకాక ఎయిడ్స్ ఉందని ప్రచారం చేశారు. తనకు ఏ జబ్బా లేదని ఆ వృద్ధురాలు ఎంతో వేడుకున్నా పట్టించుకోలేదు. దీంతో ఆ వృద్ధురాలు కలెక్టర్‌ను ఆశ్రయించింది. ఎవరూ తనను చేరదీయకుండా చేశారని ప్రజావాణిలో తనను కాపాడాలంటూ దీనంగా వేడుకుంది. ఈ ఘటన గద్వాల జిల్లాలో జరిగింది. జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం రామాపురం గ్రామానికి చెందిన హుస్సేన్‌బీ(80) సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు కె.మోహన్‌రావు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్‌కు, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుకు వేర్వేరుగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో. తన రెండో కుమారుడు, కోడలు చిన్న ఇస్మాయిల్, సాభేరాభాను తనను బాగా చూసుకుంటానని నమ్మబలికి ఇంటికి తీసుకెళ్లాడని, రామాపురం శివారులోని కోడలు సాబేరా భాను పేరున 4:26 ఎకరాలను, జూలకల్ శివారులో కొడుకు చిన్న ఇస్మాయిల్ పేరున 2:03 ఎకరాలను, కోడలు సాబేరా భాను పేరున 2:03 ఎకరాలను శాంతినగర్ తహసీల్దార్ కార్యాలయంలో గిఫ్ట్ డీడ్ చేయించుకున్నారని, ఆస్తి రిజిస్ట్రేషన్ అనంతరం తన బాగోగులు చూడటం లేదని, మానసికంగా కృంగదీశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తనకు అంటరాని రోగం ఉందని, కనీసం తనకు ఎవరూ మంచినీరు కూడా ఇవ్వకుండా చేశారని పేర్కొన్నారు. ఆధార్ కార్డు లాక్కున్నారని, ఎవరినీ సంప్రదించకుండా తన ఫోన్ లాక్ చేసి పెట్టారని తెలిపారు. తనకు తెలియకుండా తులంన్నర బంగారాన్ని తీసుకున్నారని, సేవింగ్ అకౌంట్‌లోని డబ్బులను తనను వెంటతీసుకెళ్లి డ్రా చేసుకున్నారని, తనకు డబ్బులు ఇవ్వలేదని తెలిపారు. కావున తన ఫిర్యాదును విచారించి తనకు న్యాయం చేయాలని కోరారు. తన పేరున రిజిస్ట్రేషన్ అయిన గిఫ్ట్ డీడ్‌ను రద్దు చేసి మళ్లీ తన పేరున భూమి నమోదు చేయాలని, తన ఇంటిలో వారు ఉండకుండా తన శేష జీవితం సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్ స్పందిస్తూ సదరు కోడలు, కుమారునిపై తగు చర్యలు తీసుకుని న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
12 ఆగష్టు 2025

# గత ప్రభుత్వంలో పేదలకు తీవ్ర అన్యాయం

## - యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ నాయక్ హర్షం




**బాలానగర్ మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వంలో పేదలకు తీవ్ర అన్యాయం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రాష్ట్ర ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని, అందులో భాగంగా గత పది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అందజేయని రేషన్ కార్డుల పంపిణీ కేవలం రెండేళ్ల ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులను అర్హులందరికీ అందజేస్తూ ప్రజల మన్ననలు పొందుతుందని తిరుమలగిరి కాంగ్రెస్ పార్టీ నాయకుడు, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్ నాయక్ అభిప్రాయపడ్డారు. సోమవారం బాల్‌నగర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశం మందిరం ఆవరణలో నూతనంగా జారీచేసిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే చేతుల మీదుగా రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని, ఇదివరకే ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసిందన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి నాయకత్వంలో అన్ని సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతున్నా యని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తున్న ప్రజా పాలనను ఓర్వలేక ప్రతిపక్షాలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని, రానున్న ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీలకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అనంతరం తిరుమలగిరి గ్రామ ప్రజలకు మోహన్ నాయక్ రేషన్ కార్డులను పంపిణీ చేసినట్లు తెలిపారు.

# నులి పురుగుల నివారణతో సంపూర్ణ ఆరోగ్యం



**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** చిన్నపిల్లల్లో నులిపురుగుల నివారణతో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవిస్తారని మండల తహసిల్దార్ ఎల్లన్న మండల విద్యా అధికారి పి మురళీకృష్ణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శిరీష అన్నారు. సోమవారం నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీపాఠశాలలో విద్యార్థినిలకు నులిపురుగుల నివారణకు గాను ఆల్బెండజోల్ మాత్రలను వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న పిల్లల్లో ఆకలి తగ్గుదల, కడుపునొప్పి, రక్తహీనత, ఎదుగుదల లోపం నులిపురుగుల వల్ల వస్తుందని దీనికి నివారణ గాను ఆల్బెండజోల్ మాత్ర తప్పనిసరిగా వేయించాలని వారు తెలిపారు. ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరంలోపు బాల బాలికలు నులిపురుగుల నివారణ మాత్రలను వేసుకోవాలన్నారు తెలిపారు. మండలంలో 77 33 మంది బాలబాలికలు ఉన్నారని వారందరికీ నులిపురుగుల నివారణ మాత్రలు తప్పనిసరిగా వేయిస్తామని ప్రాథమిక ఆరోగ్య వైద్యురాలు శిరీష తెలిపారు. నులిపురుగుల నివారణ కార్యక్రమానికి ప్రతిఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ ఎస్ఓ హేమలత, సిఆర్పి విజయసింహ, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ జన్మదిన వేడుకలు

## - ఆస్పత్రిలో బాలింతలకు బ్రెడ్లు, పండ్ల పంపిణీ



**మక్తల్ మేజర్ న్యూస్ :** లైన్స్ క్లబ్ డిస్టిక్ గవర్నర్ మహేందర్ కుమార్ రెడ్డి జన్మదిన ని పురస్కరించుకొని భక్తులు ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేసినట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ బీమా అధ్యక్షుడు సత్య ఆంజనేయులు తెలిపారు. ప్రోగ్రాం చైర్మన్ డాక్టర్ అశోక్ సహకారంతో అంతకుముందు లయన్స్ క్లబ్ భవనంలో కేక్ కట్ చేసి గవర్నర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆసుపత్రిలో బాలింతలకు బ్రెడ్లు, పండ్ల పంపిణీతోపాటు, ఆస్పత్రి ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ అంజన్ ప్రసాద్, కోశాధికారి ఆడెం సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ మామిళ్ల పృథ్వీరాజ్, సీనియర్ సభ్యులు బి.కొండయ్య, కర్ని స్వామి, ఎ.రవి కుమార్, అనుగొండ శ్రీనివాసులు, కోళ్ల వెంకటేష్, సుకన్య శేఖర్,డీవీ చారి, అంబాదాస్ రావు, నరేందర్, మఠం వాదిరాజ్, డాక్టర్ మణికంఠ గౌడ్, వాకిటి రమేశ్, డాక్టర్ రాజేష్ గౌడ్, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఏర్పడిన రోజు నుండి బదిలీలు కాని ఉద్యోగులను వెంటనే బదిలీ చేయాలి - బిఎస్పీ



**నాగర్‌కర్నూల్ రూరల్ మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా ఏర్పడిన నాటి నుండి ఎలాంటి బదిలీలు లేకుండా జిల్లాల్లో తీష్ఠ వేసుకుని కూర్చున్న ఉద్యోగులను వెంటనే బదిలీ చేయాలని బహుజన సమాజ్ పార్టీ(బిఎస్పీ) ఆధ్వర్యంలో ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ దేవసహాయంకి నాలుగు అంశాలపై వినతి పత్రం సమర్పించారు. బిఎస్పీ రాష్ట్ర %జుజ% మెంబర్ పృధ్వీరాజ్, జిల్లా ఇంచార్జ్ కళ్యాణ్ లు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా ఏర్పడి దాదాపు 10సం.రాలు అవుతుందనీ, ఇక్కడ రాజకీయ పదవులు అనుభవసిస్తున్న ఎమ్మెల్యే, ఎంపీలు మారుతున్న - ఇక్కడకి వచ్చిన కలెక్టర్లు, ఎస్పీలు మరియు జిల్లా అధికారులు అంతా బదిలీ అయి వెళ్తున్న కింది స్థాయిలో ఉన్న సిబ్బంది బదిలీలు లేకుండా అలానే ఎలా ఉంటున్నారని ప్రశ్నించారు. మన్ననూర్‌లో ఉండాల్సిన హీూణూా ఆఫీస్ ఇక్కడ ఉందనీ, %హీూణూా% ఆఫీస్‌లో ఇద్దరూ %ూూా%లు ఎలా డ్యూటీ చేస్తారని దుయ్యబట్టారు. ఒకే కార్యాలయంలో ఇద్దరూ %ూూా% లుగా ఎలా వ్యవహరిస్తారని అన్నారు. అట్లాగే జిల్లా %ఞూ% కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఉద్యోగిని 10 ఏండ్లుగా ఇక్కడే ఎలా ఉంటారని నిలదీశారు. జిల్లాల్లో ఉన్న అన్ని సంక్షేమ గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ లను అరికట్టాలని, అందుకుగాను కలెక్టర్ ఆధ్వర్యంలో సంక్షేమ గురుకులాల జిల్లా అధికారులు, ప్రిన్సిపాల్స్, వార్డెన్లు మరియు కేర్ టేకర్స్‌తో సమావేశం నిర్వహించాలని కోరారు. ఆ సమావేశంలో ఫుడ్ పాయిజన్‌లు జరగకుండా అధికారులను ఆదేశించాలని అన్నారు . మరోసారి జిల్లాల్లో ఫుడ్ పాయిజన్‌లు పునరా వృత్తం ఐతే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ఇచ్చిన ఏకపక్ష గురుకుల టెండర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 6-7 నెలల విద్యా సంవత్సరానికి 3 కోట్ల వార్షిక టర్నోవర్ చూపెట్టాలని, ఈ 3 కోట్ల టర్నో వర్‌లో 5% %జువీణ% కట్టాలని అంటే ఎలా కడతారని అని నిలదీశారు. జిల్లా కలెక్టర్ ద్వారా ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియాలని సూచించారు. పాత కలెక్టర్ క్యాంపు కార్యాలయాన్ని తిరిగి అతిథి గృహంగా మార్చి ప్రజా, కులసంఘాలకు మరియు రాజకీయ పార్టీలకు అందుబాటులోకి తీసుకుని రావాలనీ కోరారు. జిల్లాలో అనధికారికంగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను తొలగించకపోతే బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో ఆ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. అట్లాగే అన్ని శాఖలలో ఇలా పని చేస్తున్న ఉద్యోగులను గుర్తించి, వారిని కూడా బదిలీ చేయాలని కోరారు. ఇ కార్యక్రమంలో బిఎస్పీ అసెంబ్లీ ఉపాధ్యక్షులు పరుశరామ్, తిమ్మాజీపేట్ మండల అధ్యక్షులు రాజు, నాయకులు శంకర్, సురేష్, %దీూఖీ% విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు సాయిబాబ పాల్గొన్నారు.

# చీకటి చెరువు వాగు నుండి పెద్ద కుంటకు వెళ్లే కాల్వను మరమ్మతు చేపట్టాలి

## - సిపిఎం పార్టీ జిల్లా నాయకులు శంకర్ నాయక్



**లింగాల, మేజర్ న్యూస్:** చీకటి చెరువు వాగు నుండి నీళ్లు పెద్దకుంటకు వచ్చే కాలువను వెంటనే మరమ్మతు చేపట్టి ఆయకట్టు రైతులకు ఆదుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు శంకర్ నాయక్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కాలువను సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ చీకటి చెరువు నుండి పెద్ద కుంటకు నీళ్లు పోతున్న కాంక్రీట్ తో వేసిన కాలువ ఇక్కడికక్కడ అడుగుభాగన రంధ్రాలు పడడంతో ఆ చెరువుకు నీళ్లు పోవడం లేదని వాగులకు వెళుతుందని రైతులు ఆరోపిస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. చెక్ డ్యామ్ వద్ద గేట్లు పూర్తిగా మూసుకుపోవడంతో కాలువ నుండి నీళ్లు చెరువులోకి రాకుండా ఆగిపోయాయని కాలువలు ఎక్కడికక్కడ రంధ్రాలు పడి వాగులో నీరు పోవడం వల్ల ఏలూరు రిజర్వాయర్‌కి పోతున్నాయన్నారు. అట్టి కాలువను మరమ్మతు చేపిస్తామని గత పాలకులు అనేకసార్లు హామీ ఇచ్చిన పనులు మాత్రం మకాలేదన్నారు. ఎన్నికల సమయంలో ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అధికారంలోకి వస్తే వెంటనే మరమ్మతు చేపించి పెద్ద కుంటకు నీరు వచ్చేటట్టుగా చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని గుర్తుచేశారు. హామీ ఇచ్చి కూడా 20 నెలలు కావస్తున్న మరమ్మత్తు చేపట్టకపోవడంతో రైతులంతా తీవ్రమైన ఆందోళనలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ చెరువు కింద రైతులు 150 ఎకరాల వరి సాగు చేసుకుని జీవనం గడుపుతున్నారని అటువంటి జీవన ఆధారమే కోల్పోయి వలస పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఇట్టి వాగులకు మరమత్తు చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవా లన్నారు. మరమ్మత్తు చేయకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. గత 15- 20 ఏళ్ల నుంచి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఇరిగేషన్ అధికారులు పట్టించుకోరు పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. కేసి తండా నుంచి రాయవరం గ్రామానికి నేరుగా కొత్త వాగు తీసుకొచ్చి కొత్త కుంటకు నీళ్లు ఇస్తానని ఇచ్చిన హామీ కూడా అట్లాగే మిగిలిపోయిందని వాటిని కూడా పరిశీలించి వెంటనే మంజూరు చేసి వాగు నుంచి ఆ చెరువుకు నీళ్లు వచ్చే విధంగా వెంటనే మరమ్మత్తు చేపట్టె పనులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మల్లయ్య, నాగయ్య, స్వామి, రైతులు సత్యం, దేవుడు, రాముడు తదితరులు ఉన్నారు.

# రాహుల్. ప్రియాంక గాంధీల అరెస్టుకు నిరసనగా ప్రధాని మోడీ శవయాత్ర.. దిష్టిబొమ్మ దహనం

## - రాహుల్ గాంధీని అరెస్టు చేస్తే సహించేది లేదు

## - దొంగ ఓట్లతో గద్దెనెక్కిన బీజేపీ



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** దొంగ ఓట్లను తొలగించమంటే అరెస్టులు చేయడం దుర్మాగం మని దొంగ ఓట్లను ప్రోత్సహిస్తూ ప్రతిపక్షాల మద్దతుతో గద్దెనెక్కిన మోడీ ప్రభుత్వం నిరంకుశ పాలన చేస్తుందని వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన మోడీ శవయాత్ర దిష్టిబొమ్మ దహనం కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు దొంగ ఓట్లు ఉన్నాయని ఆధారాలతో సహా నిరూపించి వాటిని తొలగించాలని శాంతియుత పద్ధతిలో నిరసన తెలియజేస్తున్న కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ని, ప్రియాంక గాంధీ నీ అరెస్టు చేసి బిజెపి తన వక్ర బుద్ధిని ప్రదర్శించిందని వారు పేర్కొన్నారు ప్రజల కోసం అహర్నిశలు పరితపించే తమ నాయకుల పై అక్రమ కేసులు బనాయించడాన్ని నిరసిస్తూ సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ శవయాత్ర నిర్వహించి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు గత పది రోజుల క్రితం దేశంలో పెద్ద ఎత్తున దొంగ ఓట్లు నమోదయి ఉన్నాయని వాటిని తొలగించాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తే అందుకు స్పందించిన బిజెపి ప్రభుత్వం ఆధారాలతో నిరూపించాలని నోటీసులు జారీ చేసింది అందుకు సానుకూలంగా స్పందించిన గౌరవ రాహుల్ గాంధీ ఆధారాలతో సహా దొంగ ఓట్ల జాబితాలు బహిర్గతం చేశారు వెంటనే దొంగ ఓట్లను తొలగించాలని సోమవారం ఢిల్లీలో శాంతియుత నిరసన చేపట్టిన రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ అరెస్టు చేయడం బిజెపి దుర్మార్గపు పాలనచాటి చెబుతుందన్నారు ప్రతిపక్షాల మద్దతుతో గద్దినెక్కిన బిజెపి పార్టీకి ఇదే చివరి అవకాశమని రానున్న కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని వారు పేర్కొన్నారు కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రోడ్లపై వేసిన అక్రమ డబ్బులను తొలగించాలని వినతి




**జడ్చర్ల అర్బన్, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు అక్రమంగా ఆక్రమించుకొన్నా దుకాణ సముదాయాలు తొలగించాలని కోరుతూ సిఐటియు నాయకులు తెలుగు సత్తయ్య సోమవారం ప్రజావాణిలో స్థానిక తహసిల్దార్ నర్సింగ్ రావుకు వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఎంపిడిఓ కార్యాలయం ముందు ఇరువైపులా ఫుట్ పాత్ డ్రైనేజ్ రోడ్డును ఆక్రమించుకొని పండ్ల దుకాణాలు,పూల దుకాణాలు, మెకానిక్ షాపులు, టీషాప్‌లు బైక్ పంచర్ షాపులు, ఇతరత్రా అక్రమంగా నిర్మించుకున్నారు అని పేర్కొ న్నారు. గత 15,20 సంవత్సరాలనుండి కొంతమంది వ్యక్తులు తమ సొంత స్థలం లాగా పక్క షెడ్డులు నిర్మించుకొని వాటిని కొందరికి 3వేల రూపాయల నుంచి 8000 రూపాయల వరకు అద్దెలు వసూలు చేస్తున్నారనీ, సులబ్ కాంప్లెక్స్ పక్కనుంచి, కోర్టుకు వెల్లె దారి వరకు అన్ని అక్రమంగా నిర్మించుకున్నవే ఇట్టి వాటిని తొలగించాలని కోరారు. ఈ ఆక్రమణల వల్ల ప్రజలు నడుచుకుంటూ వెళ్లలేని పరిస్థితి నెలకొందని వాపోయారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందుల పంపిణీ



**ఊట్కూర్, మేజర్ న్యూస్:** మండలకేంద్రంలోని సి.పి.ఎస్. పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, అలాగే మండల పరిధిలోని కొల్లూరు, పులిమామిడి తదితర గ్రామాల పాఠశాలల్లో నులిపురుగుల నివారణ దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసి, ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ధనుంజయ గౌడ్, ఎంఈఓ మాధవి, వైద్యాధికారి డాక్టర్ రమావత్ సంతోషి, సూపర్వైజర్ నర్సింలు, ఏఎన్ఎంలు కవిత, శైలజ, గోవిందమ్మ, ఆశా వర్కర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అధికారులు నులిపురుగుల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## రాఖీతో సోదర భావం – జెడ్పి.హెచ్.ఎస్ బిజ్వార్ విద్యార్థులు



**ఊట్కూర్ మేజర్న్యూస్:** మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బిజ్వార్‌లో రక్షాబంధన్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషోర్ కుమార్, విద్యార్థులకు భారతీయ సంస్కృతిక విలువలు, సోదర సోదరీమణుల అనుబంధం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. “నేను నీకు రక్ష నువ్వు నాకు రక్ష, మనమంతా దేశానికి రక్ష, మనమంతా ధర్మానికి రక్ష” అనే నినాదాలతో విద్యార్థులు పరస్పరం రాఖీలు కట్టుకుని సోదరభావాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, మహేష్, నాగరాజ్, గజాలప్ప, మనోహర్, హర్షద్, చంద్రశేఖర్, నరేష్, శేఖర్, కృష్ణ, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోండి మండల వ్యవసాయ శాఖ అధికారి పరశురాం



**మరికల్ మేజర్ న్యూస్:** మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కొత్తగా పట్టా రిజిస్ట్రేషన్ భూములు కొనుగోలు చేసి పాసు బుక్కులు వచ్చినవారు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని మరికల్ మండల వ్యవసాయ అధికారి పరశురాం సూచించారు. జూన్ 5 వరకు కొత్తగా పట్టాదారులు పాస్ బుక్ వచ్చిన రైతులు రైతు బీమాకు దరఖాస్తు ఈనెల12 తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తు ఫారం.రైతు పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్. రైతు ఆధార్ కార్డు జిరాక్స్. నామిని ఆధార్ కార్డు జిరాక్స్ సంబంధించిన పత్రాలను అందజేయాలని తెలిపారు. పూర్తిచేసిన దరఖాస్ పత్రాలను సకాలంలో అందించి రైతులు సహకరించాలని ఆధార్ కార్డులో 18 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల వయసున్న రైతులు మాత్రమే భీమ చేసుకోవాలని పేర్కొన్నారు.రైతు బీమా పథకంతో రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిన రాష్ట్ర ప్రభుత్వం

### - సమస్యలతో ప్రజల అవస్థలు

### - బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్న్యూస్:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా నిర్వీర్యం చేసిందని దాంతో గ్రామాల్లో సమస్యలు పేరుకుపోయి ప్రజలు అవస్థలు పడుతున్నారని బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికలు నిర్వహించక పోవడంతో గ్రామాల్లో అభి వృద్ధి కుంటుపడి సమస్యలు పేరుకుపోయనీ అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయక పోవడంతో ప్రజల్లో ఇప్పటికే వ్యతిరేకత రావ డంతో ఎన్నికలు నిర్వహిస్తే ఒడిపోతా మన్న భయంతో బిసి రిజర్వేషన్ల సాకుతో ఎన్నికల వాయిదా వేస్తూ వస్తున్నదని అన్నారు.ఈ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదని విమర్శించారు. మొదటచేపట్టిన గణనలో ముస్లిం మైనా ర్టీల సంఖ్య ఎలా తగ్గింద ని,క్రైస్తవులు ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. దీనిని బట్టి చూస్తే ఈ ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లేందుకుభయప డుతున్నదని తేటతెల్లం అవుతున్నదని విమర్శించారు. ఎప్పుడు ఎన్నికలు నిర్వహించిన కాంగ్రెస్‌కు పరాభవం తప్ప దని హెచ్చరించారు. బిజెపి గెలుపు ఖాయ మని ధీమా వ్యక్తంచేశారు.

# చదువుతో పాటు ప్రతి విద్యార్థి క్రీడలు, సాంస్కృతిక రంగాల్లోనూ రాణించాలి

### - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్





**గద్వాల ప్రతినిధి మేజర్న్యూస్:** జిల్లా కేంద్రంలోని బాలభవన్‌లో ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన “దేశభక్తిని చాటుదాం” కార్యక్రమంలో గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల ప్రతిభను వెలికితీయడంలో ప్రజా నాట్యమండలి చేపట్టిన ఈ కార్యక్రమం ఆదర్శనీయం అని పేర్కొన్నారు. సెల్‌ఫోన్ వాడకం లాభనష్టాలు, గ్రామీణ జీవనం,మాదకద్రవ్యాల నివారణ వంటి సమాజానికి అవసరమైన అంశాలపై పోటీలను నిర్వహించడం విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడంలో కీలకమని ఆయన అన్నారు.బాలభవన్‌లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నేర్చుకొని వివిధ వేదికలపై ప్రదర్శనలు ఇచ్చి గద్వాలకు పేరు తెస్తున్నారని పేర్కొన్నారు.తాను ఎంత బిజీగా ఉన్నా కూడా విద్యార్థులతో సమయం గడిపేందుకు ఈ కార్యక్రమానికి వచ్చానని చెప్పారు. భవిష్యత్తులో స్వాతంత్ర్య దినోత్సవం,రిపబ్లిక్ డే వంటి వేడుకల సందర్భాల్లో ఇలాంటి కార్యక్రమాలకు ప్రభుత్వం తరఫున సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. చదువుతో పాటు ప్రతి విద్యార్థి క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో కూడా రాణించాలని సూచించారు. గద్వాల్ శాసనస భ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా నాట్యమండలి కమ్యూనిస్టు భావజాలంతో మాత్రమే కార్యక్రమాలు చేస్తుందని అనుకున్న ప్పటికీ, ఇలాంటి స్ఫూర్తిదాయకమైన, విద్యార్థులకు ఉపయోగ కరమైన కార్యక్రమాలు కూడా నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు. సెల్‌ఫోన్ అధిక వాడకం వల్ల మానవ సంబంధాలు తగ్గిపోతున్నాయని, విద్యార్థులు మంచిది%-%చెడ్డిదీ ఏంటో గుర్తించే సామర్థ్యం పెంపొందించుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల అలవాటు యువత భవిష్యత్తును చెడగొడుతుందని హెచ్చరిస్తూ, దేశభక్తి, క్రమశిక్షణ, విద్య పట్ల ఆసక్తి పెంచుకోవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో 500 మంది కూర్చునే సదుపాయంతో ఆడిటోరియం నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తెస్తానని తెలిపారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక సంప్రదాయ రంగాల్లోనూ రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ బోర్డ్ నోడల్ అధికారి హృదయరాజ్, మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్, ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## వర్షం వచ్చినప్పుడల్లా కొట్టుకపోతున్న మట్టి రోడ్డు

### - ఏళ్ల తరబడి కొనసాగుతున్న బ్రిడ్జి నిర్మాణం

### - పాఠశాలకు వెళ్లేందుకు విద్యార్థులు ఇబ్బందులు



**కేటిదొడ్డి మేజర్న్యూస్:** మండల పరిధిలోని నీలహళ్లి -పాతపాలెం ఈర్లబండ, పాగుంట, వెంకటాపురం, రాయచూరు జిల్లాలకు వెళ్లేందుకు ప్రధానంగా ఉన్న వాగు బ్రిడ్జి నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని నీలహళ్లి గ్రామస్తులు తెలిపారు. వర్షం వచ్చినప్పుడల్లా బ్రిడ్జి పక్కన వేసిన మట్టి రోడ్డు కొట్టుకుపోవడం ద్వారా రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందని బోయ రామాంజనేయులు అన్నారు. స్కూల్‌కి వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అటు నుంచి ఇటు నుంచి అటు ప్రయాణం చేసేందుకు ఇబ్బందికరంగా మారడంతో పాటు వ్యవసాయ పనుల కూలీలను తీసుకెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నామని రైతన్నలు అన్నారు. ఎన్నికల ముందు హడావిడిగా ఉన్న పాత బ్రిడ్జిని కూల్చివేసి కొత్త బ్రిడ్జి నిర్మాణం చేపట్టేందుకు పనులను ఆగమేఘాలుగా ప్రారంభించారు మధ్యలోనే పనులను వదిలేశారు. తిరిగి మరల ప్రారంభించినట్టే ప్రారంభించి నత్తనడకన బ్రిడ్జి నిర్మాణం కొనసాగుతుందని సూర్య దినపత్రికతో నీలహళ్లి గ్రామస్తులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

## జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలను సందర్శించిన యూనిసెఫ్ బృందం



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పేరు పాఠశాలను యూనిసెఫ్ బృందం సందర్శించడం జరిగింది . ఈ బృందం పాఠశాల విద్యార్థుల హాజరు బాలికల మరుగుదొడ్ల శానిటేషన్ మరియు వాష్ రూమ్స్ పనితీరు , ఇంకా కావాల్సిన వనరుల గురించి హ్యాండ్ వాష్ మరియు శానిటైజేషన్ గురించి బాలికలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. గౌరీశంకర్, ఎస్.ప్రతాప్ సింహ వారికి సహకరించి అన్ని విషయాలను తెలియజెప్పి రికార్డులో నమోదు చేయించడం జరిగింది. స్కావెంజర్స్ పనితీరు, శానిటైజేషన్‌లో భాగంగా విద్యార్థులు మధ్యాహ్న భోజనం తీసుకునే వేళలో చేతులను పరిశుభ్రంగా కడుక్కోవడం గురించి త్రాగునీటి సౌకర్యం లో భాగంగా ఆర్.ఓ.ప్లాంట్ ను దాని పనితీరును పరిశీలించడం జరిగింది.

## నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ



**కృష్ణ మేజర్న్యూస్:** జాతీయ నులిపురుగుల నివారణ పక్షోత్సావలలో భాగంగా వైద్య సిబ్బంది యంఎల్ హెచ్ పి శృతి సోమవారం మండలంలోని ముడుమాల్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఢీ శేఖర్ ఆధ్వర్యంలో 1 నుంచి 5 తరగతి విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ చేశారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత తప్పక పాటించాలన్నారు. ప్రతిరోజూ పౌష్టికాహారం తీసుకోంటూ ఆరోగ్యంగా ఉంటేనే చదువుల్లో రాణిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ శేఖర్, ఉపాధ్యాయులు భారతి, రవికుమార్, ఆస్మా నిషాత్, పద్మావతమ్మ, జ్యోతి,ఆశా కార్యకర్త పద్మమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతిపాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు వేయించడం ఉపాధ్యాయులు బాధ్యతగా తీసుకోవాలి



**మహ్మదాబాద్ మేజర్ న్యూస్ :** ప్రతి విద్యార్థులు నూలి పురుగుల మాత్రలు వాడాలని,వైద్య అధికారి బిందురణి తెలిపారు. నులిపురుగుల నివారణ దినోత్సవంని పురస్కరించుకొని సోమవారం మండల పరిధిలోని అన్ని అంగన్వాడ కేంద్రాలలో ప్రైవేట్ ప్రభుత్వ గురుకుల పాఠశాలలో 1 సంవత్సరం నుండి 19 సంవత్సరాల వరకు విద్యార్థులకు ఆల్ బెండంజోల్ మాత్రలు వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థిని విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలని నులిపురుగుల మాత్రలు తప్పకుండా వాడాలని సూచించారు. విద్యార్థులు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ హన్మంత్,సూపర్ వైజర్ మన్సూర్, ఏఎన్ఎం, కొండమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు వడ్డించాలి : మండల విద్యాశాఖ అధికారి రవీంద్రబాబు



**ధరూర్ మేజర్న్యూస్:** ప్రాథమిక పాఠశాల సోంపురంను ధరూర్ మండల విద్యాశాఖ అధికారి రవీంద్రబాబు సందర్శించి పిల్లలకు అర్థమయ్యేటట్లు బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించడం అయినది, అదేవిధంగా విద్యార్థులందరూ యూనిఫామ్‌తో వచ్చేటట్లు చేయాలని ఎఫ్ఆర్ఎస్ 100% ఉండేటట్లు చూడాలని ఉపాధ్యాయులకు ఆదేశించడం అయినది. పారిచర్ల ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడం జరిగింది. భోజనాన్ని నాణ్యతగా రుచికరంగా వేడివేడిగా మెనూ ప్రకారం చేయాలని వంట వారికి ఆదేశించడం అయినది.

సూర్య
www.suryaa.com
మంగళవారం
12 ఆగష్టు 2025

# ఆరోగ్యవంతమైన బాల్యం కోసం నులిపురుగులను నిర్మూలిద్దాం

## - మండల వైద్యాధికారి సంధ్య



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** ఆరోగ్యవంతమైన బాల్యం కోసం నులిపురుగుల నిర్మూలనకు కలిసికట్టుగా కృషిచేద్దామని మండల వైద్యాధికారి డాక్టర్ సంధ్య పిలుపునిచ్చారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా తెలకపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలలో 1 నుండి 19 ఏళ్ల వయసున్న 8745 మందికి గాను 7,562 మందికి ఆల్బెండజోల్ మాత్రలు వేసినట్లు తెలిపారు. ఈ అలవాటు మూలంగా రక్తహీనత, పోషకాహార లోపం, శారీరక మరియు మానసిక ఎదుగుదలలో అడ్డంకులు తొలగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ వీర్ పాల్, ఏఎన్ఎంలు అలివేల, శాంత, పుష్ప, శ్రీదేవి, హెల్త్ అసిస్టెంట్లు, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 13వ తేదీ రైతుబీమాకు తుది గడువు - రైతులు దరఖాస్తు చేసుకోండి

## - మండల వ్యవసాయ అధికారి గుండూరు అనిల్



**లింగాల, మేజర్‌న్యూస్:** రైతు బీమా నమోదుకు ఈనెల 13వరకు గడువు ఉందని మండల వ్యవసాయాధికారి గుండూరు అనిల్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ 2025 జూన్ 5 నాటికి పట్టా పాస్ బుక్ వచ్చిన వారికి అదేవిధంగా ఇంతవరకు రైతు బీమా చేసుకొని రైతులు మాత్రమే రైతు బీమా దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. 14 ఆగస్టు 1966 నుండి 14 ఆగస్టు 2007 మధ్యలో పుట్టిన రైతులు మాత్రమే ఈ రైతు భీమాకు అర్హులన్నారు. ఆధార్‌కార్డులో 18 నుండి 59 సంవత్సరముల వయస్సు ఉన్నవారు మాత్రమే భీమా చేసుకోవాలని సూచించారు. కొత్తగా అర్హులైన రైతులు ఫామ్, పట్టా పాసుపుస్తకం జిరాక్స్, తహసిల్దార్ డిజిటల్ సంతకం అయిన డి.ఎస్ పేపర్, ఆధార్ కాపీ, నామినీ జిరాక్స్, పత్రాలతో సంబంధిత రైతు వేదికలో దరఖాస్తుదారుడే స్వయంగా సమర్పించి నమోదు చేసుకోవాలన్నారు. అర్హులైన వారంతా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. భూమి కలిగి ఉండి ఇంకా భీమా నమోదు చేయని రైతుల వివరాలు వ్యవసాయ విస్తారణ అధికారుల వద్ద అందుబాటులో ఉందని రైతులు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరిత



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** పట్టణానికి చెందిన అడ్వకేట్ ఆంజనేయులు మృతి చెందిన విషయం తెలుసుకున్న జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత వారి స్వగ్రామం నందు ప్రార్ధివదేహానికి పూలమాలలు వేసి శ్రద్దంజలి ఘటించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్, మాల శ్రీనివాసులు, భాస్కర్ యాదవ్, దడవాయి నర్సింహులు, బి.ఆర్. ఇమ్మనేయిల్ తదితరులు ఉన్నారు.

# రైతు బీమా చేసుకోవాలి : ఏవో నర్మద



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని రైతులు రైతు బీమా చేసుకోవాలని ఏవో నర్మద కోరారు. మండల వ్యవసాయ కార్యాలయం వద్ద సోమవారం రైతులతో మాట్లాడారు జూన్ 5లోగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు ఏఈవోలను సంప్రదించి రైతు బీమా చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశం ఈనెల 13 వరకు ఉంది అని తెలిపారు. గతంలో రైతు బీమా నమోదు చేసుకున్న రైతులు ఏవైనా మార్పులు చేర్పులు ఉంటే ఈ నెల 12న వారికి అవకాశం ఉంది అని చెప్పారు. అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏవో కోరారు

# పశువుల కొట్టం కూలీ మేకలు మృతి



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలో జూలపల్లి గ్రామంలో సోమవారం తెల్లవారిజమున కురిసిన గాలివానకు పశువుల కోటుం కూలి నాలుగు మేకలు మృతి చెందిన ఘటన మహమ్మదాబాద్ మండలంలో చోటుచేసుకుంది. జూలపల్లి గ్రామానికి చెందిన, కొత్తూలబాద్ మంజుల అప్పుచేసి మేకలు కొన్నది వాటిని సాగుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నది. ఇదే తరుణంలో రోజు మాదిరిగా ఆమె మేకలు మేపి పొలం దగ్గర రేకుల కోటంలో మేకలను కట్టేసి ఇంటికి వచ్చారు. సోమవారం భారీగా కురిసిన గాలివానకు పశువుల కొట్టం కూలిపోయి అక్కడికక్కడే 6మేకలు మృతి చెందాయి. మిగతా 15 మేకలు తీవ్ర గాయాల పాలయ్యాయి. మృతి చెందిన ఆరు మేకలు విలువ సుమారు 80వేల రూపాయలు ఉండొచ్చని స్థానికులు తెలిపారు. తమని ఆదుకోవాలని, ప్రభుత్వాన్ని కోరారు.

# ఒబ్లాపూర్‌లో విధికుక్కల దాడి 60 గొర్రెపిల్లల మృతి



**ఊట్కూర్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఒబ్లాపూర్ గ్రామంలో సోమవారం మధ్యాహ్నం జరిగిన దారుణ ఘటనలో విధికుక్కల దాడికి 60 గొర్రెపిల్లలు బలి అయ్యాయి. స్థానిక గొర్రెల కాపరులు దండలి బాలరాజ్, బెళగుంది మాలప్ప, మహేష్ జంబపొల్ల తమ గొర్రెల మందను మేపుకు తీసుకెళ్లి, గొర్రెపిల్లలను పాకలో ఉంచారు. ఈ సమయంలో అక్కడికి చేరుకున్న విధికుక్కలు పాకలోకి చొరబడి, గొర్రెపిల్లలపై విరుచుకుపడ్డాయి. దీంతో అక్కడికక్కడే 60 గొర్రెపిల్లలు చనిపోయాయి. ఈ ఘటనతో సుమారు రూ.4 లక్షల ఆర్థిక నష్టం వాటిల్లిందని బాధితులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే పశువైద్య సిబ్బంది ఆంజనేయులు, జె. శివప్రసాద్ (ఎల్ఎస్ఏలు) సంఘటన స్థలానికి చేరుకుని మిగిలిన జీవాలను పరిశీలించి, గాయపడిన వాటికి చికిత్స అందించారు. ఈ సందర్భంగా గొర్రెల కాపర్లు మాట్లాడుతూ తమను ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.

# రైతులందరూ 5 లక్షల కొరకు రైతు బీమా నమోదును సద్వినియోగం చేసుకోండి



**ఐజ మేజర్‌న్యూస్:** మేడికొండ భూంపురం శివారులో కొత్తగా పట్టాదారు పాస్‌పుస్తకం వచ్చిన రైతులు తమ భీమాలో నామిని పేరును నమోదు చేసుకోగలరు. అందుకు అర్హతలు పట్టాదారు పాస్ పుస్తకం జూన్ 5 2025 లోపు వచ్చి ఉండాలి. రైతు 14/08/1967 నుండి 14/08/2007 మధ్య జన్మించిన వారై ఉండాలి. రైతుతమ నామిని మైనర్ అయినట్లయితే ఖచ్చితంగా గార్డియన్‌ను నమోదు చేయాలి చివరితేదీ 13/08)2025 ప్రభుత్వం నిర్ణయించింది అని అర్హులైన రైతుల జాబితా పంచాయతీ కార్యాలయం దగ్గర అతికించటం జరిగిందని, అర్హులైన రైతులు పూర్తిగా నింపిన రైతు భీమా దరఖాస్తు కు తమ ఆధార్, నామిని ఆధార్ ( మైనర్ అయినచో గార్డియన్ ఆధార్) జిరాక్స్‌లు పెట్టీ రైతు స్వీయముగ అప్లికేషన్ ఇవ్వాలని మేడికొండ ఏ ఈ ఓ తెలిపారు.

# ప్రజావాణికి 43 ఫిర్యాదులు

**గద్వాల ప్రతినిధి మేజర్‌న్యూస్:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 43 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 76 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్.పిసి.ఈ.ఓ. వెంకటరెడ్డి, అర్.డి.ఓ నవీన్, గృహ నిర్మాణ పి.డి.వైద్యం భాస్కర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి : కలెక్టర్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరి తగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అధికారులను ఆదేశించారుసోమవారం కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 22 దరఖాస్తులు ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమసమస్యలను జిల్లా కలెక్టర్ కలెక్టర్ సిక్త పట్నాయక్,అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్ అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎస్ శ్రీనును విన్నవిస్తూ అర్జీ లు సమర్పించారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్ప టికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్క రించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలి : జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, ఐపీస్

**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ వచ్చిన ప్రతి ఫిర్యాదు పై తక్షణమే స్పందించి చట్ట ప్రకారం పరిష్కరించే విధంగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, ఐపీస్ తెలియజేశారు. జిల్లా పోలీస్ కార్యాలయం నందు డి. ఎస్పీ, సర్కిల్ అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ జిల్లా నలుమూలల నుండి వచ్చిన 12 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉన్నతధికారులతో పాటు పోలీస్ స్టేషన్‌ల ఎస్‌హెచ్‌ఓ లకు ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి ప్రజా సమస్యలనకు సిబ్బందిని కేటాయించి త్వరితగతిన సమస్యల పరిష్కరించే దిశగా కృషి చేయాలని సూచించారు. ప్రజా పిర్యాదుల పై ఎలాంటి అలసత్వం చూపకూడదని, ఆయా కేసులలో చేసిన పురోగతి ని బాధితులకు తెలియజేయాలనీ అన్నారు. ఈ రోజు వచ్చిన పిర్యాదులలో భూ వివాదాలకు సంబంధించి - 07 కుటుంబ తగాదాలకు సంబంధించి -03 ఇతర అంశాలకు సంబంధించి 02 పిర్యాదులు రావడం జరిగింది.

# ప్రజావాణి ఫిర్యాదుల పై ప్రత్యేక దృష్టి పెట్టండి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, ప్రతి సోమవారం జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 45 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషిచేయాలని అధికారులను సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి ఏ ఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## భయపెడుతున్న గ్రామ సింహాలు



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని పలు గ్రామాల్లో గ్రామ సింహాలు స్వైర విహారం చేస్తున్నాయి. విచ్చలవిడిగా సంచరిస్తూ, చిన్నపిల్లల పై,మేకలపై, గొర్రెలపై, లేగదూడలపై, ప్రజలపై మూకుమ్మడిగా దాడికి పాల్పడుతున్నాయి. ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న వారిని కుక్కలు వెంబడించడంతో వాహనదారులు ప్రమాదాలకు గురైన సందర్భాలు ఉన్నాయి.దీంతో చిన్నపిల్లల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వీధి కుక్కలను పట్టుకొని తరలించాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు. కాగా సోమవారం మండల పరిధిలోని కారుకొండ గ్రామంలో వీధి కుక్కల గుంపు మేజర్ న్యూస్ కు కనిపించిన దృశ్యం.

## ఎర్ర సత్యం వర్ధంతిని విజయవంతం చేద్దాం

### - సింగిల్ విండో చైర్మన్ మాడేమోని నరసింహులు

**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** నేడు జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం వర్ధంతి వేడుకలను విజయవంతం చేయాలని మండల సింగిల్ విండో చైర్మన్ మాడెమోని నరసింహులు పేర్కొన్నారు.మండల కేంద్రంలోని ఎర్ర సత్యం చౌరస్తాలో గల విగ్రహం దగ్గర మంగళవారం ఉదయం 10:30నిమిషాలకు కార్యక్రమం జరుగుతుందని, మండల వ్యాప్తంగా గల ఎర్ర సత్యం అభిమానులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు,యువత పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు.

## వాగులో కార్మికుడు మృతి

**తెలకపల్లి మేజర్‌న్యూస్:** తెలకపల్లిమండల పరిధిలోనిగట్టు నెల్లికుదురు గ్రామంలో ఆదివారం రాత్రి వాగు దాటుతుండగా యూపీ బలియాకు చెందిన కార్మికుడు బినర్సి (64) గల్లంతయ్యాడు, సోమవారం ఉదయం బి నర్సి ఒడ్డుకు తేలాడు, మృతుడు స్థానిక క్రషర్ వద్ద కార్మికుడిగా పని చేస్తున్నారు, సామాగ్రి కొనుగోలు కోసం గ్రామంలోకి వచ్చి తిరిగి వెళ్తుండగా గల్లంతయ్యాడు, తోటి కార్మికుడు మనోజ్ ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ పరుశురాములు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్టు తెలిపారు

## గురు స్వాములకు యంపిల్ ఫైర్ మైక్ సెట్ వితరణ



**చిన్నచింతకుంట. మేజర్ న్యూస్:** మండల పరిధిలో నీ దమగ్నాపూర్ గ్రామము లో సోమవారం దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి నివాసంలో ఉంద్యాల గ్రామ నికి చెందిన గురు మందిరం కొరకు యంపిల్ మైక్ సెట్ కావాలి అని జిఎంఆర్ సేవ సమితి అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణమూర్తి నీ అడిగిన వెంటనే స్పందించి వితరణ చేశారు ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి చేతుల మీదిగా ఇవ్వడం జరిగింది ఇందుకు గాను గ్రామస్థులు ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కృష్ణమూర్తి కి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బాధితుడికి పరామర్శ



**కోడేరు, మేజర్ న్యూస్:** గత కొన్ని రోజుల క్రితం కోడేరు గ్రామానికి చెందిన ఒగ్గు రాములు నాగర్ కర్నూల్ నుంచి బైక్ పై కోడేరు కు వస్తుండగా పెద్ధముద్దునూర్ దగ్గర రోడ్డు మీద వున్న కరెంట్ తీగలు గొంతుకు తగిలి తీవ్రంగా గాయపడడంతో కుటుంబ సభ్యులు ఒగ్గు రాములు ను హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చేర్పించారు. దీంతో విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూ రెడ్డి రఘువర్ధన్ రెడ్డి హైదరాబాదులోని హాస్పిటల్‌కు చేరుకుని ఒగ్గు రాములును పరామర్శించారు. ఒగ్గు రాములు త్వరగా కోలుకోవాలని, మెరుగైన వైద్యం అందించాలని హాస్పిటల్ వైద్యులను కోరారు.

## ఉప్పునుంతలలో ఘనంగా జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం



**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** బాలుర ప్రాథమిక పాఠశాల లో జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి వైద్య అధికారి డాక్టర్ స్వప్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వప్న మాట్లాడుతూ, పరిశుభ్రత లేమి, కలుషిత ఆహారం, బహిరంగ మలవిసర్జన, చెప్పులు లేకుండా నడవడం వంటి అలవాట్లు నులి పురుగుల వ్యాప్తికి కారణమని తెలిపారు. వీటివల్ల రక్తహీనత, కడుపు నొప్పి, వికారం, నీరసం వంటి సమస్యలు వస్తాయని హెచ్చరించారు. విద్యార్థులు శుభ్రత పాటించడం, చేతులు సబ్బుతో కడుక్కోవడం, కూరగాయలు, పండ్లు శుభ్రంగా కడిగి తినడం, పౌష్టికాహారం తీసుకోవడం వంటి అలవాట్లను అలవరచుకోవాలని సూచించారు. "ఆరోగ్యమే మహాభాగ్యం" అని విద్యార్థులకు పిలుపునిచ్చారు. 1-19 సంవత్సరాల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. హెల్త్ సూపర్వైజర్ ప్రభావతి, హెల్త్ అసిస్టెంట్ డి. శ్రీనివాసులు, ఎ.ఎన్.ఎంలు దేవి, వీణ, ఉపాధ్యాయులు గాజుల వెంకటేష్, చందన, సంగీత పాల్గొన్నారు.

## ఈనెల 24 నుంచి మహెఫిలే నాతే పోస్టర్ ఆవిష్కరణ



**పాలమూరు మేజర్ న్యూస్:** అంజుమనే ఫైజానే షర్ఫీయా ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీ నుంచి సెప్టెంబర్ 4 వరకు 40వ 12 రోజుల మహెఫిలే నాతే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు డాక్టర్ గయాజ్ పాష హకం షర్ఫీ, బుర్హాన్ షర్ఫీ వెల్లడించారు. సోమవారం జిల్లా కేంద్రం బర్హానే బాద్ షా దర్గా ఆవరణలో పోస్టర్లను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ అల్లా చివరిదూత హజ్రత్ మహ్మద్ ప్రవక్త (స.అస) 1500 జన్మదిన వేడుకలను పురస్కరించకొని రబీలవల్ మాసంలో పట్టణంలోని ఎంపిక చేసిన మజీదుల్లో నాతే షరీఫ్ కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 24న మక్కా మజీద్, 25న ఖుబా, 26న రైసా, 27న మర్దాన్‌అలీషా, 28న సాలేహిన్, 29న మదీనా, 90న రహెమత్, 31న ఇబ్రాహీం, వచ్చేనెల 1న తైబా. 2న మోతి, 3న కౌసర్, 4వ తేదీన బర్ధానే బాదేషా దర్గా ఆవరణలో నాతే షరీఫ్, కార్యక్రమాలు ఉంటాయన్నారు. 40 ఏళ్ల క్రితం మా తండ్రి గౌస్ పాష ఖాద్రీ అతం షర్ఫి ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టినట్లు తెలిపారు. నాతో షరీఫ్ కార్యక్రమంలో ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి సిల్వర్ మెడల్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మతపెద్దలు మౌలానా మొహాసిన్ పాష ఖాద్రీ, చందా హుస్సేని, జహంగీర్ పాష ఖాద్రీ పాల్గొన్నారు.

## నూతన స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయాలి

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** నూతన స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నూతన స్వయం సహాయక సంఘాల ఏర్పాటు పై శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సంఘాలు వృద్ధ సంఘాలు దివ్యాంగుల సంఘాలు మరియు కిశోర బాలిక సంఘాలను ఏర్పాటు చేయాలని. గ్రామాల్లోని పేద వారిని సంఘంలో చేర్పించాలని, 60 సంవత్సరాలపై పడిన వారు, దివ్యాంగులు, కిశోర బాలికలను గుర్తించి అందరూ సంఘాలలో చేరేలా వారిని ప్రోత్సహించాలని. వారికి బ్యాంకు ఖాతాలు తెరిపించాలని, బ్యాంకు లింకేజీ చేయాలని. బ్యాంకు ఖాతా తెరవడంలో ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత ఏపీఎం లను సంప్రదించాలని కలెక్టర్ అన్నారు. బ్యాంకు లింకేజ్ వంటివి పూర్తి చేయడంలో జిల్లా వెనకపడకుండ సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు ప్రత్యేక దృష్టి సారించాలని. ఈ నెల ఆఖరి నాటికి సంఘాలలో చేరేలా చూడాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ నరసింహులు, అదనపు డి.ఆర్.డి.ఓ శారద, ఏపీఎం లు, డిపిఎం లు, సీసీ లు, ఓపీ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉంచాలి

### - రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు




**పాలమూరు మేజర్ న్యూస్:** రైతులకు సరిపడా యూరియా నిలువలు అందు బాటులో ఉంచాలని తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్సులు లక్ష్మయ్య, కడియాల మోహన్ డిమాండ్ చేశారు. రైతులకు యూరియా కొరత తీర్చాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ ముందు చేపట్టిన ధర్నాలో వాళ్ళు మాట్లాడారు. నాటు వేసుకునే సమయంలో యూరియా అందుబాటులో లేనందున రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కేంద్రం నుండి కేటాయించిన 9.80 లక్షల టన్నుల యూరియకు 6.60 లక్షల టన్నులు మాత్రమే సరఫరా చేశారని, ఫలితంగా రైతుని ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు అవసరమైన యూరియా, డి ఏ పి, పురుగు మందు, కాంప్లెక్స్ ఎరువులను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ విజయేంద్ర బోయికి అందజేశారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జి. నర్సిములు, సీఐటీయూ జిల్లా కోశాధికారి చంద్రకాంత్, సీఐటీయూ సీనియర్ ఖమర్ అలీ, నగర కార్యదర్శి రాజ్ కుమార్,రాజు,పాండు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదుల పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### - నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్లు, అమరేందర్, దేవ సహాయం



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు, అమరేందర్, దేవ సహాయం, అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్‌తో కలిసి అదనపు కలెక్టర్లు, అమరేందర్, దేవ సహాయం,ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు, మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 22 ఫిర్యాదులు వచ్చాయని, ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ విభాగా సూపరింటెండెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ గురుకుల పాఠశాలలో నులిపురుగుల మందుల పంపిణీ

### - జిల్లా అధికారి సాయినాథ్ రెడ్డి, డాక్టర్ భవాని రెడ్డి



**మదనపురం మేజర్ న్యూస్:** మధనాపురం మండల పరిధిలోని కేజీబీవీ మరియు స్థానిక గురుకుల పాఠశాల లో నిర్వహిస్తున్న జాతీయ నులిపురుగుల కార్యక్రమాన్ని జిల్లా ప్రోగ్రామ్ అధికారి డా.సాయినాథ్‌రెడ్డి పర్యవేక్షించడం జరిగింది. ఈ పర్యవేక్షణ లో భాగంగా ఈ కార్యక్రమం మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు మరియు అన్ని పాఠశాలలో, జూనియర్ కాలేజీలలో 11.08.2025 న 1 సంవత్సరం నుండి 19 సంవత్సరాలు వయస్సు వరకు ఆల్బండాజోలు మాత్రలు వేయడం జరుగుతుంది అని చెప్పటం జరిగింది.తదనంతరం స్థానిక ప్రైవేట్ పాఠశాల న్యూ సక్సెస్ స్కూల్ ను విజిట్ చేయడం జరేగింది. 11 వ తేదీన న వేసుకోని పిల్లలకు ఈ నెల 18 న మోప్ ఆఫ్ డే నిర్వహించడం జరుగుతుంది. నులి పురుగులు ముఖ్యంగా చిన్నపిల్లలులో 3 రకాలు చిన్న ప్రేగులలో పరాన్న జీవులు గా జీవిస్తాయి.ఇవి ఏలిక పాములు లేక నట్టలు, దారపు పురుగులు, కొంకి పురుగులు పిల్లలులో కడుపు నొప్పి, వికారం, ఆకలి లేకపోవడం, నీరసం, రక్త హీనత మొదలైన లక్షణాలు కలిగిస్తాయి. వ్యక్తి గత పరిశుభ్రత, చేతులు భోజనంకు ముందు సబ్బుతో శుభ్రం చేసుకోవడం, మల విసర్జన తర్వాత సబ్బు తో చేతులు కడుకో వడం, పాదరక్షలు ధరించడం చేయాలి. ఈ కార్యక్రమంలో డాక్టర్భవాని రెడ్డి ఎంఓ మరియు వైద్య సిబ్బంది మరియు కేజీబీవీ సిబ్బంది పాల్గొనటం జరిగింది.

## పాఠశాల విద్యార్థుకు నూలి పురుగుల మాత్రలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి



**దేవరకద్ర మేజర్ న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గం బాల బాలికల్లో నులి పురుగుల సమస్య నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతి ఏటా అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తోందని దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి అన్నారు. నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో నిర్వహించిన ఆల్బెండజోల్ టాబ్లెట్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జియంఆర్ పాల్గొన్నారూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రెండు విడతల్లో నులి పురుగు నివారణ మాత్రలు ప్రభుత్వం పంపిణీ చేస్తుందని, పాఠశాలల్లోని పిల్లలందరికీ ఆల్బెండాజోల్ మాత్రలను అందించనున్నామని తెలిపారు. అనంతరం దేవరకద్ర పట్టణంలో కౌకుంట్ల నాగయ్య. కిరాణం అండ్ జనరల్ స్టోర్‌ను ప్రారంభించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవర్కద్ర వైద్య అధికారులు వారి బృందం మరియు మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన కడా చైర్మన్



**కోస్గి మేజర్‌న్యూస్:** కోస్గి పట్టణంలో వివిధ అభివృద్ధి పనుల పరిశీలన నిమిత్తం కాడ చైర్మన్ వెంకట్ రెడ్డి విస్తృతంగా పర్యటించి పలుఅభివృద్ధి పనులను పరిశీలించారు. శుక్రవారం కోస్గి మున్సిపల్ పరిధిలో జరుగుతున్న పార్క్ అభివృద్ధి కోసం గుర్తించబడిన భూములను చూశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొడంగల్ రోడ్డు సెరి కల్చర్ కార్యాలయం,శివాజీ చౌక్ జంక్షన్, హాస్పిటల్ రోడ్డుముదిరాజ్ కమ్యూనిటీ హాల్ అమ్మవారు ఆలయానికి 3 ఎకరాలు, హాస్పిటల్ డ్రెయిన్ భూమి0.26 గుంటల భూమి మునిసిపల్ వాణిజ్య భవనం కోసం ప్రతిపాదించబడిన స్థలం అదే విధంగా మహబూబ్ నగర్ రోడ్డు నుండి శివాజీ విగ్రహ ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించారు. అనంతరం బ్యాడ్మింటన్ కోర్టు సందర్శన చేశారు. కోర్టుకు వెళ్ళే రోడ్డు గుర్తులు, డివైఎస్ఓ జ్సందర్శించడానికి, నిర్వహణను ప్లాన్ చేయడానికి మరియు నిర్వహణ కమిటీని ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఇసుకబావి స్థలాన్ని పరిశీలించారు. అనంతరం బీసీ కాలనీలోని మున్సిపల్ పార్క్‌ను సందర్శించారు. పార్క్‌ను శుభ్రం చేయించాలని, ఆట వస్తువులు, పరికరాలను సరిగ్గా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. భూమి కేటాయింపు మరియు పార్క్ అభివృద్ధి ప్రణాళికలపై పార్క్ శుభ్రత మరియు పరికరాల సెటప్‌ను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి,తుడుం శ్రీనివాస్ తదితరులున్నారు.

## శ్రీ ఉమామహేశ్వరంలో భారీ వర్షాల కారణంగా ఆలయానికి వచ్చే జాగ్రత్తలు పాటించాలి
### - ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అచ్చంపేట మండలంలోని శ్రీశైలంక ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర పుణ్యక్షేత్రంలో రాత్రి కురుక్షణం భారీ వర్షం వల్ల శ్రీశైలం ఉత్తర ద్వారం శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో రాత్రి కురిసిన భారీ వర్షానికి వరద ప్రవాహం వచ్చి కొండపైన నుండి వచ్చే ప్రవాహం వల్ల భారీ వరద చేరడంతో ఆలయానికి వచ్చే భక్తులకు, యాత్రికులకు జాగ్రత్తలు తీసుకోవాలని, వంశీకృష్ణ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు శ్రీ ఉమామహేశ్వర ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డికి భక్తులకు సూచించారు. భక్తులకు జాగ్రత్తలు తీసుకోవాలని కొండచరియలు, నీటి ప్రవాహం వచ్చే ప్రాంతాలకు భక్తులు,యాత్రికులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. దేవాలయ సిబ్బందికి, భక్తులకు, యాత్రికులకు, ఇబ్బందులు కలుగకుండా దైవదర్శనం చేసుకునే విధంగా భక్తులకు సహాయంగా ఉండాలని చైర్మన్ వీరమ్మధవరెడ్డి సూచించారు, ఘాట్ రోడ్డును కూడా పరిశీలించడం పరిశీలించారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పవన్ పాల్గొనారు.

## ఆలయాల అభివృద్ధికి పనిచేస్తా

- నల్లకుంటను తిరిగి పునఃనిర్మిస్తాం
- అధికారం లేనప్పుడు మినంబరం ఆలయానికి రానివ్వలేదు
- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్:** జడ్చర్ల నియోజక వర్గంలో ఆలయాలను అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. సోమవారం జడ్చర్ల పట్టణంలోని రంగ నాయక స్వామి గుట్ట పై శ్రావణ మాస ఉస్తావాల్లో పాల్గొని రంగనాయక స్వామి కి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండల పరిధిలోని అల్వాన్ పల్లి గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ పరుశ్వేదిశ్వర స్వామి ఆలయ గాలి గోపురం భూమి పూజలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలను ప్రస్తావించారు. తనను గతంలో అధికారం లేనప్పుడు కొందరు నాయకులు ఆలయానికి రాకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. ఆ దేవుడి దయవల్ల ఈ రోజు తాను ఎమ్మెల్యేగా గాలి గోపురం పూజకు వచ్చానని అన్నారు. అలాగే ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా జడ్చర్ల పట్టణంలో పలు ప్రాంతాలు ముంపుకు గురవుతున్నాయి ఇందుకు అనేక కారణాలు ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా పట్టణంలో ఉన్న నల్లకుంట చెరువును గతంలో కొందరు నాయకులు రియల్ ఎస్టేట్ కోసం చెరువులో నాలానీ నిర్మించడంతో చిన్నపాటి వర్షానికి రోడ్ల పైకి నీరు వచ్చి ముంపు గురవుతున్నాయని అన్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్ చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారని వెంటనే చెరువు స్థలాన్ని పరిశీలించి ఆక్రమణలు తొలగించాలని సూచించినట్లు పేర్కొన్నారు. కమీషనర్, చైర్ పర్సన్, పాలక వర్గం సభ్యులు ప్రణాళిక సిద్ధం చేసి చెరువు పునఃనిర్మానికి త్వరలోనే నిధులు కేటాయించి చర్యలు చేపడతామని అన్నారు. కార్యక్రమంలో చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ క్రీడల్లో ప్రతిభ చాటిన వనపర్తి జిల్లా పోలీసు ఆణిముత్యం

- వరల్డ్ పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌లో బంగారు పథకాలు సాధించిన హెడ్ కానిస్టేబుల్ సన్మానించిన ఎస్పీ రావుల గిరిధర్
- తెలంగాణ పోలీసు వాటర్ స్పోర్ట్స్ విభాగానికి కోచ్‌గా సేవలు



**వనపర్తి క్రైమ్ మేజర్‌న్యూస్:** ప్రతిభ గల పోలీసు క్రీడాకారులను అన్ని విధాల ప్రోత్సహిస్తామని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. అంతర్జాతీయ స్థాయి క్రీడలలో జులై నెలలో అమెరికా అలబామాలో నిర్వహించిన వరల్డ్ పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్ మీట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వనపర్తి జిల్లా చెందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ పసుపుల కృష్ణారావు ఎ ఆర్‌హెచ్‌సి 2077 - 2 బంగారు పతకాలను సాధించాడు. సోమవారం జిల్లా పోలీసు కార్యాల యంలో జిల్లా ఎస్పీ ఆయనను పూలమాల శాలువాతో సన్మానించి అభినందించారు. ఎస్పీ మాట్లా డుతూ వనపర్తి జిల్లా పోలీసు సి బ్బందికి తమ విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడులను మరియు వివిధ రకాల సవాళ్ల నుంచి ఉపశమనం పొందేలా మరియు నూతనత్తేజంతో తమ విధి నిర్వహణలో పాల్గొనేలా చేయడానికి క్రీడాలలో పాల్గొనడానికి అనుమ తిస్తూ ప్రోత్సహిస్తూన్నామని పేర్కొన్నారు. వనపర్తి జిల్లా ఏఆర్ హెడ్ కానిస్టేబుల్, పసుపుల కృష్ణారావు అమెరికాలో గోల్డ్ మెడల్ సాధించాడు. జిల్లా ఏఆర్‌హెడ్ కానిస్టేబుల్ పసుపుల కృష్ణారావు హైదరాబాద్ డీజీపీ కార్యాలయంలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ తెలంగాణ పోలీసు వాటర్ స్పోర్ట్స్ విభాగానికి కోచ్‌గా ఉన్నాడు. అమె రికా అలబామాలో నిర్వహించిన వరల్డ్ పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ స్పోర్ట్స్ విభాగం తరపున ఇండోర్ రోయింగ్ గేమ్ 50 సంవత్సరాల విభాగం లో ప్రతిభ కనబర్చి గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ ఆటలో 80 దేశాల నుంచి 8500మంది పాల్గొనగా.. పసుపుల కృష్ణారావు గోల్డ్మెడల్ సాధించాడు. బంగారు పతకం సాధించిన హెడ్ కానిస్టేబుల్ కృష్ణారావుకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంకా అంతర్జాతీయ స్థాయిలో క్రీడల్లో పాల్గొని విజయాలు సాధించి,దేశానికి, రాష్ట్రానికి, వనపర్తి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని ఎస్పీ ఆశభావాన్ని వ్యక్తం చేసారు. ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిసిఆర్బి డిఎస్పీ, ఉమామహేశ్వరరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్,డిసిఆర్బీ ఎస్సై, తిరుపతి రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## 13న మెగా జాబ్ మేళా

**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** ఎంవీఎస్ ప్రభుత్వ డిగ్రీ మ్యాజిక్ బస్సు ఫౌండేషన్- ఎంవీఎస్ డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ఆగస్టు 13 న బుధవారం కళాశాలలో మెగా జాబ్ డ్రైవ్ నిర్వహిస్తామని సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్.ఎన్.సి కంపెనీలు మరియు బ్యాంకుల హెచ్‌ఆర్ లు అభ్యర్థులకు ఇంటర్వ్యూ ద్వారా సెలక్షన్స్ ఉంటాయని తెలిపారు. మహబూబ్నగర్ మరియు ఇతర జిల్లాల నుండి కూడా నిరుద్యోగులు ఇంటర్వ్యూకు హాజరు కావచ్చుని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు 25 వేల రూపాయల వరకు వేతనం ఉంటుందన్నారు. ప్రధానాచార్యులు ప్రొఫెసర్ కె. పద్మావతి వివరాలు వెల్లడిస్తూ,అభ్యర్థులు ఆగస్టు 13న ఇంటర్వ్యూకు హాజరయ్యేందుకు తమ బయోడేటా తో పాటు పది, ఇంటర్, డిగ్రీ, ఆధార్ కార్డు, జిరాక్సుతో పాటు పాస్పోర్ట్ సైజు ఫోటోతో రావాల్సి ఉంటుందన్నారు. అభ్యర్థుల తమ బయోడేటా ఐదు సెట్ల ను సమర్పించాల్సి ఉంటుంది. అభ్యర్థులు ఆగస్టు 13న ఉదయం 10 గంటలకు కళాశాల యందు సెమినార్ హాల్ లో హాజరవ్వాలని తెలిపారు.

## నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి వివేక్ వెంకటస్వామి



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం కొండనాగుల గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతో కలిసి సోమవారం తెలంగాణ రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. అచ్చంపేట నియోజకవర్గంలో పూర్తయిన పలుఅభివృద్ధి పనులను ప్రారంభించేందుకు విచ్చేసిన మంత్రి వివేక్ వెంకట స్వామికి టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు మండల ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్‌రెడ్డి వెంకట్ రెడ్డి, మండల నాయకులు ఆవుల తిరుపతయ్య, కొండనాగుల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, భూత్పూర్, మూసాపేట,
కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757